## రజతోత్సవ సభను జయప్రదం చేయండి



పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 21: వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో 27న కేసీఆర్ అధ్యక్షతన జరిగే బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకుడు తాటి రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. చెన్నూర్ మండలంలోని కొమ్మెరలో నాయకులు, కార్యకర్తలతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ విడుదల చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగే బీఆర్ఎస్ రజతతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం చిన్న శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, పైడాకుల రాయమల్లు, మాజీ ఉప సర్పంచ్ సంతోష్ గౌడ్, రవి, మోండెం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలి

దండేపల్లి, ఏప్రిల్ 21 : వేమనపెల్లి మండలం మంగెనపెల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని దండేపల్లి మండలం మాకులపేట జీపీ పరిధి రామునిగూడెంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ తీసి, నిరసన తెలిపారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే అబ్దుల్లా మాట్లాడుతూ.. అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తి కన్నయ్యను కులం పేరుతో ధూషించి బెదిరించారని, వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. కారకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పరమేశ్, హరీ, రఘు, లచ్చు, జలపతి, కృష్ణ, రవిశంకర్, గోపాల్ తదితరులు ఉన్నారు.

వేమనపల్లి, ఏప్రిల్ 21 : వేమనపల్లి మండలం బుయ్యారం రహదారిపై తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం తెలిపారు. కన్నయ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని జిల్లా నాయకురాలు మరిమల మల్లేశ్వరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తొర్రెం రామయ్య, మరిమల బుచ్చయ్య , మడె బాయక్క, దుర్గక్క తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో గ్రాడ్యుయేషన్ డే

దండేపల్లి, ఏప్రిల్ 21 : దండేపల్లి మండలం ద్వారక ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక విద్య ముగించుకున్న 5వ తరగతి విద్యార్థులకు పట్టా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో చిన్నయ్య మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం చిన్న నర్సయ్య, హెచ్ఎం నీరటి సురేశ్, సీఆర్పీ సురేందర్ పాల్గొన్నారు.

రెబ్బెన, ఏప్రిల్ 21 : రెబ్బెన మండల కేంద్రంలోని ఎస్వీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ చంద్రశేఖర్ హాజరై, విద్యార్థులకు సర్టిఫికెటుల అందించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దేవభూషణం, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్‌గౌడ్, సింగరేణి అసిస్టెంట్ మేనేజర్ సాయితేజ, హెచ్ఎం సంజీవ్‌కుమార్, నాయకులు దుర్గం రాజేశ్, ఉపాధ్యాయులు హిమబిందు, జాడి తిరుపతి, మౌనిక, మంజు, దేవిక, లక్ష్మి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

మంచిర్యాల, (ఏసీసీ), ఏప్రిల్ 21 : జిల్లా కేంద్రంలోని ఏసీసీ 3, గౌతమీ నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలతో అనుబంధ పోషకాహారం, పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, శారద, పద్మావతి, జయ, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, రాజేశ్వరి, ఆర్పీ మీన తదితరులు పాల్గొన్నారు.

జన్నారం, ఏప్రిల్ 21 : పోషణ పక్షోత్సవంలో భాగంగా మండలంలోని రేండ్లగూడ అంగన్‌వాడీ కేంద్రం-2లో సూపర్‌వైజర్ కవిత, టీచర్లు గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు రాజమణి, ప్రమీలా, తిరుపతమ్మ, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యే లక్ష్యం

మందమర్రి, ఏప్రిల్ 21 : ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని మందమర్రి ఎంఈవో దత్తుమూర్తి అన్నారు. పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్నాతకోత్సవం నిర్వహించారు. ఎంఈవోతో పాటు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పద్మజ హాజరై, విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి పాఠశాలలో అందించే సౌకర్యాలు, సేవలను వివరిస్తూ ముద్రించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. హెచ్ఎం శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు భీంపుత్ర శ్రీనివాస్, ఉమాదేవి, లలిత, రవి, పాఠశాల చైర్మన్ దూలం అంజలి తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవాలు ఉత్సాహన్ని కలిగిస్తాయి

దహెగాం, ఏప్రిల్ 21 : పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు విద్యార్థుల్లో ఎంతో ఉల్లాసన్ని, ఉత్సహన్ని కలిగిస్తాయని దహెగాం ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. మత్యంపేట ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం సుప్రియ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. అనంతరం గతంలో ఇక్కడ హెచ్ఎంగా పనిచేసి, ఉద్యోగోన్నతిపై వెళ్లిన భీమనాథుల మహేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయురాలు ప్రియాంక, మోటివేషన్ టీచర్ సుందిల్ల రమేశ్, ఏపీసీ చైర్మన్ అనిత, సింగిల్ విండో వైస్‌చైర్మన్ రాపర్తి ధనుంజయ్, నాయకులు పోతుగంటి భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి

దండేపల్లి, ఏప్రిల్ 21 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని ఎంఈవో చిన్నయ్య, దండేపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నరేందుల శ్రీనివాస్ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం రోల్ మోడల్ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడే చదువుకొని ఇటీవల గ్రూప్-1లో ర్యాంక్ సాధించిన బానావత్ వనజను సన్మానించారు. వనజ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకన్నారు. అనంతరం పాఠశాలలో వరల్డ్ డిసబిలిటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

## మాల మహానాడు కమిటీ

బెల్లంపల్లి, ఏప్రిల్ 21 : తెలంగాణ మాలమహానాడు బెల్లంపల్లి నియోజకవర్గ, పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కుంబాల రాజేశ్ తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా మాసు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా అంగూరి సుభాష్, పట్టణాధ్యక్షుడిగా అంగూరి సుభాష్, ప్రధాన కార్యదర్శిగా పైడిమల్ల చంద్రశేఖర్, కోశాధికారిగా పట్నం చక్రధర్, గౌరవాధ్యక్షులుగా సుంకిత సమ్మయ్య, తొగరి సత్యనారాయణ, సొత్కు శ్రీనివాస్, ఆసాది మధు, బందెల మురళి, గుండా మాణిక్యం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎలుక ఆకాశ్, సలహాదారులుగా పాముల రాజలింగు, సుకాసి కృష్ణ, నంది కొమురయ్య, ఉపాధ్యక్షులుగా గీస రాజేశం, భూపెల్లి శ్రీధర్, ముల్కల రాజేశ్, కార్యదర్శులుగా పంబాల శ్రీనివాస్, బట్టల రమేశ్ ఎన్నికయ్యారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ

నస్పూర్, ఏప్రిల్ 21 : ఉపాధి సామర్థ్యాన్ని పెంచేందుకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని టాస్క్ ఆర్‌సీ మేనేజర్ సాయికుమార్ సో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హ త గల యువతకు సంబంధిత నైపుణ్యాలను అందించి, ఉ పాధి అవకాశాలు పెంపొందించంచనున్నట్లు పేర్కొన్నారు. 28న శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు 95027 86438 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి

- 25వ తేదీ నుంచి ఉచిత సైన్స్ శిబిరం
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్ : పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్, డీఈవో యాదయ్య

నస్పూర్, ఏప్రిల్ 21 : ప్రయోగాత్మక విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థి దశ నుంచే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకునేలా అవకాశాలు కల్పిస్తున్నట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ మేరకు వేసవి సెలవుల్లో జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో 25వ తేదీ నుంచి విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. కలెక్టరేట్‌లో సోమవారం డీఈవో యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబుతో కలిసి సైన్స్ సమ్మర్ క్యాంప్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గల సైన్స్ కేంద్రంలో 25 నుంచి 12 రో జుల పాటు ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 212 మంది విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకున్నారని, ప్రభుత్వ సంబంధిత పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 21 : నస్పూర్‌లోని సీతారాంపల్లి గ్రామ రైతు వేదికలో భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంపై కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ చట్టాన్ని భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, ఆర్డీవో శ్రీనివాస్‌రావు, నస్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు, పీఏసీఎస్ డైరెక్టర్లు ధర్ని మధు, దోనిపెల్లి లింగయ్య, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఏప్రిల్ 21 : లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు అంజనీపుత్ర గ్రామ సంఘం, వెంకట్రావుపేటలో వినాయక గ్రామైఖ్య సంఘం, ఎల్లారం గ్రామంలో రాజ రాజేశ్వర గ్రామ సంఘం, గుల్లకోట గ్రామంలో లక్ష్మీప్రసన్న గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. నిర్వాహకులు కొనుగోలు సమయంలో రైతులు, ధాన్యం వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధిత రైతుకు రసీదు జారీ చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వర్ రావు

కాసిపేట, ఏప్రిల్ 21 : విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్ రావు పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. కాసిపేట మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్న ధర్మారం, కోనూర్, మద్దిమాడ గ్రామ పంచాయతీలను సందర్శించారు. జీపీ రికార్డులను తనిఖీ చేశారు. నీటి సరఫరా, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని కార్యదర్శులను ఆదేశించారు. సెగ్రిగేషన్ షెడ్లను సందర్శించి, తడి, పొడి చెత్తను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ, కార్యదర్శులు మోబిన్, దీప్తి, సురేశ్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులు

తాండూర్, ఏప్రిల్ 21 : తాండూర్ తహసీల్ కార్యాలయాలంలో సోమవారం రెవెన్యూ, మండల పరిషత్, పోలీసులు సంయుక్తంగా భూ తగాదాల పరిష్కార వేదిక, ప్రజావాణి నిర్వహించారు. 3 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ తెలిపారు. తాండూర్ మండలం రేచినిలోని ఆలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూములు నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారని, రెవెన్యూ అధికారులు పరిశీలించి అడ్డుకోవాలని గ్రామస్తులు కోరారు. రాజీవ్‌నగర్ జీపీ పరిధిలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. దరఖాస్తులను పరిశీలించి, 15 రోజుల్లోగా క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షించి, పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, తాండూర్ సీఐ కుమారస్వామి, డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఏప్రిల్21 : దండేపల్లి తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మండల కేంద్రానికి చెందిన దీకొండ లక్ష్మణ్.. పెద్దవాడలో ఇంటింటికీ నల్లానీరు రావడం లేదని ఫిర్యాదు చేశాడు. తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, డీటీ విజయ, ఎంపీవో, వివిధ శాఖల అధికారులున్నారు.

మందమర్రి రూరల్, ఏప్రిల్ 21 : మందమర్రి తహసీల్ కార్యాలయంలో భూ తగాదాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీలాదర్ సతీశ్‌కుమార్ తెలిపారు. మొత్తంగా 6 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు నందిపాటి రాజు వినతిపత్రం సమర్పించారు.

## మురుగు కాలువలో మంచి నీటి వాల్వు



పక్క చిత్రంలో మీరు చూస్తున్న నిజమే.. మురుగు కాలువలో ఏర్పాటు చేసింది మంచి నీటి వాల్వే. మంచి నీరు కలుషితం అవుతుందని తెలిసి కూడా అధికారులు ఇలా ఏర్పాటు చేయడం విమర్శలకు దారి తీస్తున్నది. తాండూర్ మండలం అచ్చలాపూర్ పంచాయతీ పరిధి గంపలపల్లి గ్రామంలో మురుగునీరు ప్రవహించే కాలువలో మంచినీరు సరఫరా చేసే పైపులైన్ వాల్వు ఏర్పాటు చేశారు. లీకేజీ ఏర్పడి నీరు కలుషితమైతే ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదమున్నది. అధికారులు స్పందించి, వేరే చోట ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - తాండూర్, ఏప్రిల్ 21

మురుగు కాలువలో అమర్చిన మంచినీటి వాల్వు

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 21 : జిల్లాలోని బీసీ హాస్టళ్లలోని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల 12 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డీ బ్రహ్మానందం డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఇన్‌చార్జి సజీవన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కేవలం నెలకు రూ.13,600తోనే జీవిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు.. 12 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉంటే డ్యూటీ ఎలా చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు కల్పించుకొని వర్కర్లకు వేతనాలు విడుదల చేయాలన్నారు. లేకపోతే నిరవధిక సమ్మెకు పిలుపునివావల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమురయ్య, లక్ష్మి, శారద, పార్వతి, శకుంతల, పోశక్క, సరోజ, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

## 19 మందికి కారుణ్య ఉద్యోగాలు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 21 : శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో సోమవారం 19 మంది యువతీ, యుకులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను జీఎం ఎం శ్రీనివాస్ అందించారు. సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించి, అంకితభావంతో పనిచేయాలని వారికి జీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, డీవైజీఎం అరవిందరావు, పీఎం రాజేశ్వర్, వీటీసీ మేనేజర్ వెంకటరామారావు, సీనియర్ పీవో కాంతారావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

నస్పూర్, ఏప్రిల్ 21 : మంచిర్యాల జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు డీఈవో యాదయ్య తెలిపారు. జిల్లాలోని మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో టెన్త్ పరీక్షకు 504 మందికి 438 మంది హాజరవగా, 66 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఇంటర్‌లో మొత్తం 928 మందికి గాను 824 మంది హాజరు కాగా, 104 మంది గైర్హాజరైనట్లు వివరించారు.

## విరమణ ఉపాధ్యాయుడికి సన్మానం

మందమర్రి రూరల్, ఏప్రిల్ 21 : మండలంలోని పొన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, స్కూల్ అసిస్టెంట్ టంకశాల నరేందర్ విరమణ పొందగా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో దత్తు మూర్తి హాజరయ్యారు. ఎస్ఎంసీ చైర్మన్ సంకే శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వాల రవీందర్, పెంచాల మధు, వార్డు మాజీ సభ్యుడు గడ్డం శ్రీనివాస్, గ్రామస్తులు దుర్గం మధు, వేల్పుల రాజారాం, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ అభినందనీయం

రెబ్బెన, ఏప్రిల్ 21 : అంబలి పంపిణీ అభినందనీయమని రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వదద సోమవారం ఇందిరానగర్ కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళీ దేవస్థానం ప్రధాన అర్చకులు దేవర వినోద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వేసవి ముగిసే దాకా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, ఏప్రిల్ 21 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచందర్ అన్నారు. మండలంలోని కన్నెపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, ముత్తె నారాయణ, ఉన్నారు.

## పవర్ చాంపియన్‌షిప్‌నకు ఎంపిక

జైనూర్, ఏప్రిల్ 21 : ప్రపంచ పవర్ చాంపియన్ షిప్‌నకు మండలంలోని పానపటార్ బాలురు ఆశ్రమ పాఠశాల ఐదోతరగతి విద్యార్థి దుర్వా కృష్ణ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు దారాసింగ్ తెలిపారు. ముంబైలో 22న జరిగే చాంపియన్ షిప్ లో భాగంగా తమ పాఠశాల నుంచి విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు

కాసిపేట, ఏప్రిల్ 21 : ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన హర్యానా రాష్ట్ర వస్త్రధారణ, సంస్కృతిసాంప్రదాయాల ప్రదర్శనలు అలరించాయి. ఎంఈవో, హెచ్ఎం ముక్తవరం వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ దేశంలో అందరూ భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉంటారన్నారు. ఉపాధ్యాయులు పుష్పలత, శాంకరి, జ్యోతి, మాధవీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంచార కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మంచిర్యాల, (ఏసీసీ), ఏప్రిల్ 21 : రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉంటే, అందులో సంచార జాతులవారు 10 శాతం ఉన్నారని, వారి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద సోమవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కులాలకు మాత్రమే కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం సబబుకాదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య భాస్కర్, గుమ్ముల శ్రీనివాస్, శాఖపూరి భీంసేన్, శ్రీపతి రాములు, రమేశ్ తదితరులున్నారు.

## 5వ తేదీలోగా జీతాలు చెల్లించాలి

మంచిర్యాల, (ఏసీసీ), ఏప్రిల్ 21 : ప్రతి నెలా 5వ దీలోగా జీతాలు చెల్లించాలని, ఆలస్యమవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు పలు డిమాండ్లపై సంఘం ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కాంట్రాక్టు కార్మికులు కమిషనర్‌కు బహిరంగ లేఖ రాశారు. మార్చి నెల జీతాలు ఇప్పటివరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి రీత్యా పనిదినాన్ని 12 గంటల వరకు తగ్గించాలని కోరారు. నాయకులు గోవర్ల ఆశయ, బూడిద సాగర్, ఆవునూరి లింగయ్య, ఆవుల శ్రీనివాస్, సంఘం గౌరవాధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికుల ఆందోళన

శ్రీరాంపూర్, ఏప్రిల్ 21 : ధన్‌బాద్‌లోని సీఎంపీఎఫ్ ప్రధాన కార్యాలయం ఎదుట రిటైర్డ్ కోల్‌మైన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రిటైర్డ్ కార్మికులు ఆందోళన చేశారు. అలాగే బీసీసీఎల్ జోన్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి, బొగ్గు కార్యదర్శి అండ్ బీవోటీ చైర్మన్‌కు మెమమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి బిందేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ 1998 నుంచి సీఐఎల్‌లో పెన్షన్ పథకం అమలులో ఉందని, నేటికీ వేలాది మంది రిటైర్డ్ బొగ్గు కార్మికులకు రూ.వెయ్యి కంటే తక్కువ పెన్షన్ వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్‌ను సవరించాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రెబ్బెన, ఏప్రిల్ 21 : మండలంలోని తక్కలపల్లి, రోళ్లపహాడ్ గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెబ్బెన ఏఈ ఇమ్రాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రెబ్బెనలోని ఎన్టీఆర్ కాలనీ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఏరియాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

లక్షెట్టిపేట, ఏప్రిల్ 21 : లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మునుగంటి చంద్రశేఖర్ (51) హైదరాబాద్‌లోని దవాఖానలో సోమవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పురోహితుడు చంద్రశేఖర్ ఆదివారం ఎల్లారంలో పురోహిత్యం ముగించుకొని బైక్‌పై ఊరికి బయల్దేరాడు. ఈ క్రమంలో వెనుకాల నుంచి బెలేనో కార్ వచ్చి ఢీ కొట్టడంతో తీవ్రగాయ్యాయి. కుటుంబ సభ్యులు హైదరాబాద్ దవాఖానకు తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొంపదతూ మృతిచెందాడు. చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కూతురు జాహ్నవి ఫిర్యాదు మేరకు వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి ఒకరు..

జైనూర్, ఏప్రిల్ 21 : జైనూర్ మండలం పోచంలొద్ది పంచాయతీ పరిధి కొండపటార్ గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మణ్ (60) పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. లక్ష్మణ్ అనారోగ్య సమ్యతో పాటు, కొద్ది రోజులుగా మదానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం పురుగుల మందు తాగాడు. గ్రామస్తులు గమనించి, ప్రభుత్వ దవాఖాన తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఒకరికి గాయాలు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 21 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్‌పై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కాసిపేట మండలం ధర్మరావుపేటకు చెందిన హన్మండ్ల సాగర్(29) గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మండ్ల సాగర్ చున్నంబట్టిలోని ఓ బైక్ మెకానిక్ వద్ద మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. రాత్రి పని ముగించుకొని మంచిర్యాల వైపుకు వస్తుండగా, ఫ్లై ఓవర్‌పై అదుపు తప్పి పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అంబులెన్స్‌లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా, ఎలాంటి ఫిర్యాదూ అందలేదని తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కోటపల్లి, ఏప్రిల్ 21 : గ్రామాల్లో అందరూ సీసీ కెమెరాలు ఏరాపటు చేసుకోవాలని కోటపల్లి ఎస్ఐ రాజేందర్ సూచించారు. అన్నారం గ్రామంలో ఆర్ఐఎస్ వెంకటేశ్‌తో కలసి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం యువకులు వాలీబాల్ కిట్లను అందచేశారు.

కాసిపేట, ఏప్రిల్ 21 : కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుంగగూడలో మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.

## ఆర్టీసీ ఎండీకి ట్వీట్

రెబ్బెన, ఏప్రిల్ 21 : గోలేటి క్రాస్‌రోడ్‌లో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని, అన్ని రకాల బస్సులు అపాలని ఆర్టీసీ ఎండీ సజ్జనర్‌ను ఎక్స్(ట్విట్టర్) వేదికగా కోరినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ తెలిపారు. గతంలో బస్టాప్ ఉండేదని, అన్ని బస్సులు అగేవని పేర్కొన్నారు.

## నస్పూర్‌లో భారీ చోరీ

- 14 తులాల బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న సీఐ ఆకుల అశోక్

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 21 : నస్పూర్ పట్టణంలో భారీ చోరీ జరిగింది. ఎవరూ లేని ఇంట్లో బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. సోమవారం బాధితులు సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, గాలింపు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. నస్పూర్ కాకతీయ కాలనీకి చెందిన భూపెల్లి లావణ్య తన కొడుకుతో 18న గోదావరిఖనిలో బంధువుల వివాహానికి వెళ్లింది. సోమవారం ఇంటికి రాగా, తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా, బీరువాలోని దాదాపు రూ.4,25,000 విలువ గల 14 తులాల బంగారు అభరణాలు, రూ.5 వేలు పోయినట్లు గుర్తించారు. వెంటనే పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జితేందర్ కేసు నమోదు చేశారు. మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలానికి పోలీసులు, క్లూస్ టీం సిబ్బంది చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి, సోదాలు చేశారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరి అరెస్ట్



జైపూర్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ శ్రీధర్

జైపూర్, ఏప్రిల్ 21 : జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఇందారం టేకుమట్ల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం గంజాయి సేవిస్తున్న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రాటే నరేశ్, చౌతకారి శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాటే నరేశ్, చౌతకారి శ్రీకాంత్ తరుచూ కాగజ్‌నగర్‌కు బైక్‌పై వెళ్లి, గుర్తు తెలియని వ్యక్తి వద్ద రూ.5 వేలకు 500 గ్రాముల గంజాయి కొంటున్నారు. వారు సేవించగా, మిగిలిన దానిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం కూడా గంజాయి తీసుకవచ్చి టేకుమట్ల క్రాస్ రోడ్డు నీలగిరి ప్లాంటేషన్‌లో సేవిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 102 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్‌లు, బైకు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఒకరిపై ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 21 : ప్రేమ పేరిట మోసం చేసిన లక్షెట్టిపేటకు చెందిన పొన్నం వినయ్‌పై సోమవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఓ యువతి (ఫిర్యాదురాలు/బాధితురాలు) డిగ్రీ పూర్తి చేసి, మంచిర్యాలలో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నది. ఈ క్రమంలో పొన్నం వినయ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. అనంతరం చాటింగ్ చేస్తూ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడు. 2024, జూన్ 14న మంచిర్యాలలో ఆమెను శారీరకంగా లొంగదీసుకున్నాడు. అనంతరం యువతి పెళ్లి ప్రస్తావన తీసుకురాగా, బూతులు తిట్టాడు. పెళ్లికి నిరాకరించాడు. దీంతో మోసపాయానని గ్రహించిన యువతి, మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు పొన్నం వినయ్‌ని లక్షెట్టిపేటలోని తన ఇంటి వద్ద పట్టుకొని అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ వెల్లడించారు.

## చోరీ కేసులో ముగ్గురు..

బెల్లంపల్లి, ఏప్రిల్ 21 : కాల్‌టెక్స్ ఏరియాలోని ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన సిరిగిరి స్వప్న, మరో ఇద్దరు మైనర్లను సోమవారం అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. కాల్‌టెక్స్ ఏరియాలోని దాసరి జ్యోతి ఇంట్లో ఈ నెల 18న పెండ్లి భారత్ జరుగుతున్నది. ఈ సమయంలో ఎవరూ లేని సమయంలో సిరిగిరి స్వప్న, మరో ఇద్దరు మైనర్లు ఇంట్లోకి చొరబడి బంగారం, డబ్బు దొంగతనం చేశారు. కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ఫిర్యాదుదారుడిని సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

## ఇద్దరి రిమాండ్

జన్నారం, ఏప్రిల్ 21 : అటవిలో టేకుచెట్లు నరికిన పొనకల్ గ్రామ పంచాయతీ పరిధి కొత్తపుట్టిగూడకు చెందన పెంద్రం శ్రీనివాస్, వెడ్మ మధూకర్‌కు లక్షెట్టిపేట కోర్టు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించినట్లు సోమవారం సెక్షన్ ఆఫీసర్ శివకుమార్ తెలిపారు. డివిజన్‌లోని జన్నారం రేంజ్ పరిధి చింతగూడ సెక్షన్, పైడిపెల్లి బీట్‌లో అక్రమంగా చెట్లు నరికిన శ్రీనివాస్, మధూకర్‌ను కోర్టులో హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. కాగా, వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## ముగ్గురి బైండోవర్

కన్నెపల్లి, ఏప్రిల్ 21 : దాడికేసులో భీమిని మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన పెద్దపల్లి నగేశ్, పెద్దపల్లి గణేశ్, పెద్దపల్లి సురేశ్‌ను తహసీల్దార్ ఎదుట సోమవారం బైండోవర్ చేసినట్లు కన్నెపల్లి పోలీసులు తెలిపారు. మల్లీడి గ్రామానికి చెందిన పెద్దపల్లి ప్రశాంత్ టేకులపల్లి గ్రామంలో ఇల్లు కట్టుకుంటున్నాడు. ఈ భూమి విషయంలో ప్రశాంత్‌కు నగేశ్, గణేశ్, సురేశ్ మధ్య తగాదా నడుస్తున్నది. ఈ క్రమంలో ముగ్గురు ప్రశాంత్‌పై కర్రలతో దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో పాటు, ఇలాంటి గొడవలు చేయకుండా కన్నెపల్లి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు

హాజీపూర్, ఏప్రిల్ 21 : మండల కేంద్రంలో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వైద్యాధికారి శాంతి రేఖ ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమం మే 14వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని పశువులు కలిగి ఉన్న రైతులు తమ పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులతో పాటు వైద్య సహాయకులు నారాయణ, గోపాలమిత్ర రవి పాల్గొన్నారు.

కౌటాల, ఏప్రిల్ 21 : మండలంలోని బోదంపల్లిలో పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి అంజలి తెలిపారు. 4 నెలల వయస్సు పైబడిన పశువులు, గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది భిక్షపతి, ప్రకాశ్, ఖాదీర్ రైతులున్నారు.